తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

# సూర్యాపేట జిల్లా రాజపత్రము

ఎక్స్‌ట్రార్డినరి

# SURYAPETA DISTRICT GAZETTE

**EXTRA ORDINARY**

**PUBLISHED BY AUTHORITY**

**Notification by Government**

---

**No.23/2017** **SURYAPET** **Dt. 25-08-2017**

---

**FORM – VI**

**Preliminary Notification**

**Proceedings No.G/1897 /17,** **Date: 25-08-2017.**

Imprint Form – VI as proposed by the Revenue Divisional Officer, Kodad to an extent of Ac.2.23 ½ gts. in Sy.no.546/1 this land is required for the public purpose namely to provide burial ground to 1st R&R Centre Cinthriyala (V), Chinthalapalem (M) in Suryapet District.

25/8/17

**District Collector,**
**Suryapet.**

To,
Copy to the Revenue Divisional Officer, Kodad.
Copy to Partha Sarathi Graphics for Gazette Printing.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

సూర్యాపేట జిల్లా రాజపత్రము

ఎక్స్ ట్రార్డినరి

**TELANGANA STATE GAZETTE**
**EXTRA ORDINARY**
**PUBLISHED BY AUTHORITY**
**Notification by Government**

---

**No.** 23 **SURYAPET** **Dt.** 25 **- 08-2017**

---

**No.G/1897 /17,** **Dt:** 25 **- 08-2017.**

Whereas the Government described in the schedule below mentioned, for the public purpose of providing burial ground to R&R centre, Chintriyala village of Chinthalapalem Mandal, Suryapet District being provided by Executive Engineer Division No.2 Jaggaiahpeta.

Whereas the Government intends to exempt the application of provisions of Chapter-II and III of the Right to Fair Compensation and Transparency in LA RR Act, 2013 as the above said purpose falling under the preview of Section 11 (1) as amended vide Amendment Ordinance No.4 of 2015 r/w rule 2 (C) of TSRFCT in LA RR Rules, 2014.

Now, therefore, in exercise of powers conferred in the Section 10 A of above said Ordinance, the Government i.e. District Collector, Suryapet as per Section 3 (e) of LA R&R act, 2013 read with Rule 2 (c) of TSRFCT in LA R&R Rules 2014, hereby exempts the lands described in the Schedule below mentioned, from the application of provisions of Chapter II and III of the Right to Fair Compensation and Transparency in LA RR Act, 2013.

| Sl.No. | Name of the Village | Survey No. | Classification | Area under Acquisition (in acre) Ac. Gts. |
|---|---|---|---|---|
| 1 | Chintriyala | 546/1 | Dry | 2.23 ½ |
| | **Total Extent:** | | | **2.23 ½** |

**District Collector,**
**Suryapet.**

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము**

**రెవెన్యూ (భూసేకరణ) శాఖ**

**జిల్లా కలక్టర్ కార్యాలయము, సూర్యాపేట**

**ఫారం VI**

**(ప్రాధమిక ప్రకటన)**

**భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 యొక్క సెక్షన్ 11(1) రూల్ 19(1) అనుసరించి.**

**బి2/1315/2017** **తేది:25.08.2017**

కార్యనిర్వాహక ఇంజనీయర్ పులిచింతల ప్రాజెక్ట్ , డివిజన్ -2 జగ్గయ్యపేట గారు ఇచ్చిన రిక్వీజేషన్ ప్రకారం ఈ దిగువ షెడ్యూల్ లో నిర్దిష్ట పరచిన సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం, చింత్రియాల గ్రామంలో ఉన్న భూమి విస్తీర్ణం ఎ. **2.231/2 గుంటలు** ప్రజా ప్రయోజన నిమిత్తము అనగా పులిచింతల ప్రాజెక్ట్ 1వ పునరావాసకేంద్రం చింత్రియాల గ్రామములోస్మశానవాటిక ఏర్పాటు చేయుట కొరకు అవసరమైనదని భావించినందున, తెలంగాణ ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్, సూర్యాపేట గారు, భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 లోని సెక్షన్ 11(1) అనుసరించి భూసేకరణ నిమిత్తము ఇట్టి ప్రకటన జారీ చేయనైనది.

భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము,2013 సవరణ కొరకై ఉద్దేశించి జారీ చేసిన ఆర్డినెన్స్ నెం.4/2015, తేది:03.04.2015 సెక్షన్ 10 ఎ(1)(ఇ) ననుసరించి, మరియు తెలంగాణ ప్రభుత్వము జారీ చేసిన చట్టము 21/2017, తేది 17.05.2017 మరియు ఇందుకనుగుణముగా తెలంగాణ ప్రభుత్వము జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు నెం 69 రెవెన్యూ (జె.ఎ & ఎల్. ఎ) శాఖ తేది. 29.05.2015 ననుసరించి, చాప్టర్ (2) లోని సామాజిక ప్రభావం అధ్యయన నివేదిక మరియు చాప్టర్ 3 ప్రకారం ఆహార భద్రత పరిరక్షణ మినహాయింపు ఇవ్వనైనది.

కావున ఈ ప్రాజెక్ట్ క్రింద సూర్యాపేట జిల్లాలో చింతలపాలెం మండలం, చింత్రియాల గ్రామ పరిధిలో విస్తీర్ణము సుమారు ఎ 2.231/2 గుంటలు గల భూమి ఈ దిగువ షెడ్యూలులో చూపిన విధముగా భూ సేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

**షెడ్యూలు**

మండలం: **చింతలపాలెం** గ్రామం: **చింత్రియాల**

| క్ర.నం | సర్వే నెంబరు | భూమి యాజమాన్య విధము (పట్టా/ ప్రభుత్వ ఇనాం) | భూమి రకము ఖుష్కి/తరి | భూసేకరణ చేయు విస్తీర్ణము | భూమికి సంబంధించిన వ్యక్తుల వివరములు మరియు చిరునామా,పట్టాదారు /అనుభవదారుపేరు) | హద్దులు | | | | చెట్లు/ కట్టడములు వగైరా |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | 6 | | | | 7 |
| 1 | | 2 | 3 | 4 | 5 | ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | |
| **1** | 546/1 | **అసైండ్ పట్టా** | **ఖుష్కి** | **2.231/2** | **బానావతు జిజి, భర్త. రామ్ ప్రసాద్, నివాసం: నక్కగూడెం, మజీర చింత్రియాల, ( ప & అ)** | **546** | **546** | **546** | **రోడ్డు** | **లేవు** |

భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 లోని సెక్షన్ 11(1) అనుసరించి భూసేకరణ నిమిత్తము ప్రకటన జారీ చేయనైనది.

సదరు భూసేకరణ భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, సూర్యాపేట, భూసేకరణ అధికారి మరియు రాజస్వ మండల అధికారి, కోదాడ గారి కార్యాలయంలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పనిదినములలో కార్యాలయ వేళలలో పరిశీలన చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము/ జిల్లా కలెక్టర్, సూర్యాపేట మరియు రాజస్వ మండల అధికారి, కోదాడ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూ సేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశంలోకి ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూ సేకరణ కు ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, సూర్యాపేట గారి అనుమతి లేకుండా ప్రాధమిక ప్రకటన జారీ చేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు ఏవిధమైన చర్యలు చేపట్టరాదు.

సదరు చట్టములోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు గాని, ఆక్షేపణలు గాని ఉన్న ఎడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి అరువది (60) దినములలోగా జిల్లా కలెక్టర్, సూర్యాపేట మరియు రాజస్వ మండల అధికారి, కోదాడ గార్ల అభ్యంతరములు లిఖిత పూర్వకముగా తెలియచేయవచ్చును.

| | | |
|---|---|---|
| రెవెన్యూ డివిజినల్ అధికారి<br>కోదాడ. | సంయుక్త కలెక్టర్ ,<br>సూర్యాపేట | జిల్లా కలెక్టర్,<br>సూర్యాపేట |

8